# :: “ సుందరకాండ పఠనం ” - శ్రీ రామదాసు కీర్తన :: 05.11.2020 ::

పల్లవి : చరణములే నమ్మితి నీ దివ్య ।
చరణములే నమ్మితి ॥ ॥ చరణములే ॥

చరణం : వారధి గట్టిన వర భద్రాచల ।
వరదా వరదా వరదా నీ దివ్య ॥ ॥ చరణములే ॥

చరణం : వనమున రాతిని వనితగ జేసిన ।
చరణం చరణం చరణం నీ దివ్య ॥ ॥ చరణములే ॥

చరణం : పాదార విందమే ఆధారమని నేను ।
పట్టితి పట్టితి పట్టితి నీ దివ్య ॥ ॥ చరణములే ॥

చరణం : వెయ్యారు విధముల కుయ్యాలించిన ।
అయ్యా అయ్యా అయ్యా నీ దివ్య ॥ ॥ చరణములే ॥

చరణం : బాగుగ నన్నేలు భద్రాచల రామ ।
దాసుడ దాసుడ దాసుడ నీ దివ్య ॥ ॥ చరణములే ॥